# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

మంగళవారం | 27 మే 2025 | పేజీలు 8





మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో ఆకుల సతీష్ ఆధ్వర్యంలో ఫిర్యాదు..

## దుండిగల్ మండలంలో..!

# రూ.200 కోట్ల భూ కుంభకోణం..!

### సీలింగ్ మిగులు భూమి 19 ఎకరాలు ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం..

- దుండిగల్ మండలం దుండిగల్ గ్రామ శివారు సీలింగ్ భూమిని ఎన్ఆర్ఐలకు కేటాయింపు.
- సర్వే నెం.322, 323,324,325,326,327, 359,360,361,363,423,424,425,426.
- 14 సర్వే నెంబర్‌ల లోని 19 ఎకరాల సీలింగ్ మిగులు భూమి ఒకేచోట కేటాయింపు..
- ప్రైవేటు వ్యక్తులకు- ప్రభుత్వ భూమిని వక్రమార్గం కట్టబెట్టడమే గాక..
- అక్రమార్కులకు లబ్దిచేకూరే విధంగా సర్‌ప్లస్ సీలింగ్ భూమిని ఒకేచోట కేటాయించారు..
- సంబంధిత భూమిని ప్రస్తుత కలెక్టర్ నిషేధిత జాబితాలో పెట్టినప్పటికీ రేకుల ఫెన్సింగ్..
- రెండు చెరువులు "పల్లవోని కుంట, జమున కుంట" ఆక్రమణపై చర్యలకు డిమాండ్..
- రూ.200 కోట్లు విలువైన "సీలింగ్ మిగులు భూమిని స్వాధీన పరుచుకోవాలని ఫిర్యాదు..

నిషేధిత జాబితాలో ఉంచిన.. సంబంధిత ప్రభుత్వ సీలింగ్ భూములకు ఫెన్సింగ్..

- ఒక కలెక్టర్, సీసీఎల్‌ఏ అధికారి,ఒక ఆర్డీవో, ఇద్దరు దుండిగల్ తహశీల్దార్‌ల నిర్వాకం..?
- బీఆర్ఎస్ హయాంలోనే ఓ మాజీ మంత్రి సహా ఎమ్మెల్సీ హస్తం ఉన్నట్టు సమాచారం..
- ప్రభుత్వ భూమిని నలుగురు ఎన్ఆర్ఐ లకు కట్టబెట్టిన రెవెన్యూ యంత్రాంగం..
- రిజిస్ట్రేషన్‌ల సమస్య ఉత్పన్నం కావడంతో కథ అడ్డం తిరిగింది..
- ఆ నలుగురు ఎన్ఆర్ఐలపై దుండిగల్ పియస్‌లో కేసునమోదు..
- మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో ఈ భూ కుంభకోణంపై ఫిర్యాదు..

-2లో



మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, మే 26:

భూ రికార్డులకి అధికారులుగా ఉంటు..! ప్రభుత్వ భూముల పరిరక్షణ పేరుతో..! సంబంధిత అధికారులే భూ కుంభకోణాలకు తెరలేపుతున్నారు.. ప్రజాప్రతినిధులనే ప్రభువులుగా భావిస్తున్నారో ఏమో తెలియదు కానీ..! రెవెన్యూ అధికారుల పనితీరుతో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని స్పష్టమవుతుంది.. దుండిగల్ మండలం, దుండిగల్ గ్రామ శివారు సీలింగ్ సర్‌ప్లస్ (మిగులు) భూములు సుమారు రూ.200 కోట్ల కుంభకోణంపై ప్రజావాణి ఫిర్యాదుతో వెలుగులోకి వచ్చింది.. 14 సర్వే నెంబర్‌లలో 19 ఎకరాల ప్రభుత్వ సీలింగ్ మిగులు భూమిని ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టడానికి..! రెవెన్యూ విభాగంలో కీలకపాత్ర పోషించిన ఆ ఐదుగురు అధికారుల నిర్వాకం విలువ, రూ.200 కోట్ల కుంభకోణం.. ఈ వ్యవహారం మొత్తం గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో..! మేడ్చల్ జిల్లాలో వివిధ శాఖల అధికారులు తన చెప్పుచేతుల్లోనే ఉండాలనే నియంతృత్వ విధానాన్ని అమలుచేసి.. అధికార యంత్రాంగంపై ఏకచత్రాధిపతిగా రాజ్యమేలిన ఓ ఎమ్మెల్సీ హస్తం ఉన్నట్టు ఆరోపణలు వస్తున్నాయి..

## కేటీఆర్ క్యాంపు ఆఫీసులో సీఎం ఫొటో రగడ..

### రేవంత్ రెడ్డి ఫొటో పగలడంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తల తోపులాట



- సిరిసిల్ల కేటీఆర్ క్యాంపు ఆఫీసులో సీఎం ఫొటో పెట్టేందుకు కాంగ్రెస్ యత్నం
- అడ్డుకున్న బీఆర్ఎస్ శ్రేణులు, ఇరువర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం
- సీఎం రేవంత్ రెడ్డి ఫొటో పగిలిపోవడంతో కాంగ్రెస్ ఆగ్రహం
- పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసుల లాఠీఛార్జ్

-3 లో


## బీజేపీ, కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరికలు..


- కాంగ్రెస్ అభయహస్తం మేనిఫెస్టో శతాబ్దపు ఘోరమైన మోసమని కేటీఆర్ ఆరోపణ
- బీఆర్ఎస్‌ను వీడిన పది మంది ఎమ్మెల్యేలపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం
- సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ విధానం నిందలు, దండాలు, చందాలని విమర్శ
- కేటీఆర్ సమక్షంలో చేరిన గద్వాల బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు
- ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం భయపడుతోందని కేటీఆర్ వ్యాఖ్య

-3 లో



# దుండిగల్ మండలంలో..! రూ.200 కోట్ల భూ కుంభకోణం..!



2

1

GOVERNMENT OF TELANGANA
(REVENUE DEPARTMENT)

| From | To |
|---|---|
| E. Mallaiah, B.A. LLB., Tahsildar, Dy. Collector Cadre Gandimaisamma Dundigal Tahsil. | The Spl. Gr. Dy. Collector & Revenue Divisional Officer Malkajgiri Division. |

Lr. No. B/ 1599 /2019, Dated: 30.08.2019.

Sir,

Sub: LANDS – Medchal Malkajgiri District - Gandimaisamma Dundigal Mandal – Dundigal Village- Sy. No.322, 323, 324, 325, 326, 327, 359, 360, 361, 362, 423, 424, 425 & 426 - Extent 102-38 gts – A/o Sri. PV Parameshwar Rao & (3) others - Requested for issue of Pattedar Passbooks – Enquiry report called for – submitted – Reg.

Ref:1) Spl., Gr., Dy., Collector and RDO., Malkajgiri Division. Lr. No B/698/2019, dated:23.07.2019.
2) Report of the Mandal Girdawar, Gandimaisamma Dundigal Mandal dt: 23.08.2019.


&&&&&

I invite kind attention to the references cited, it is submitted that through the reference 1st cited, the Spl., Gr., Dy., Collector and R.D.O., Malkajgiri Division while enclosing the copy of the application submitted by Sri P.V. Parameshwar Rao & (3) others through which they have stated that they are Non-resident Indians settled in United States of America and they have purchased an extent of Ac.174-00 land in Sy.Nos.322, 323, 324, 325, 326 327, 359, 360, 361, 363, 423, 424, 425 and 426 situated at Dundigal village, Gandimaisamma-Dundigal Mandal [the then Quthbullapur Mandal]. They have stated that the then Mandal Revenue Officer, Quthbullapur Mandal has sanctioned mutation for an extent of Ac.102-38 gts., in Sy.Nos.322, 323, 324, 325, 326, 327, 359, 360, 361, 363, 423, 424, 425 and 426 situated at Dundigal village, Gandimaisamma-Dundigal, Medchal-Malkajgiri District in their favour vide proceedings No.A/421/96 dated:16-08-1998 while excluding the balance land taken over towards surplus land under the provisions of the A.P. Land Reforms [COAH] Act 1973 of their vendors. They have stated that out of Ac.174-00 gts., purchased by them, part of all the Sy.Nos., have been shown as ceiling surplus land, while showing the parts of the land in all the Sy.Nos. as retainable lands to the extent of Ac.102-38 gts. The applicants have requested for allotment of Ac.102-38 gts., in one or two compact blocks while considering the ceiling surplus land one side and one compact block as it may be much useful for utilization of the said ceiling surplus land by the Government for any required purpose. Hence, it is requested to enquire into the matter and submit a detailed report for taking further action in the matter.

It is submitted that the matter has been got enquired by the field staff of this office, and they have submitted a report stating that they have visited the lands bearing Sy. Nos 322, 323, 324, 325, 326, 327, 359, 360, 361, 362, 423, 424, 425 & 426, situated at Dundigal village, Gandimaisamma-Dundigal Mandal and verified with reference to the record and the documents filed by the applicant and it was

Scanned with CamScanner

2019 నాటి భూ కేటాయింపు ప్రక్రియలో, తహశీల్దార్ నివేదిక..



Dated: 14/05/2024

From

K. Narendra Kumar,
Managing Director,
M/s. Venkata Praneeth Developers Private Limited,
Flat No.40-42, Pranav Complex,
Praneeth Nagar,
Mallannapet Village,
Dundigal – Gandimaisamma Mandal,
Medchal – Malkajgiri District.

To

The Station House Officer,
Dundigal Police Station,
Dundigal,
Medchal – Malkajgiri District.

Sub: - Criminal complaint directed against P.V. Parameshwara Rao, S/o. P.V. Subba Rao, presently resident of Hyderabad relating to Criminal breach of trust, criminal misappropriation and cheating in connection with the land situated in different survey numbers of Dundigal Village, Dundigal -Gandimaisamma Mandal, formerly Qutubullahpur Mandal, Medchal – Malkajgiri District – Request of registration of Crime and follow up investigation against the sauid persons – Reg.

Sir,


As managing Director, M/s. Venkata Praneeth Developers Private Limited, I had entered into a complex document captioned as Agreement of sale with the following persons.

1. P.V. Parameshwar Rao, S/o. P.V. Subba Rao
2. Thomas Mark Sequeira
3. Lynnette Sequeira

Which has contained various reciprocal obligations in connection with the large extent of land parcel in Dundigal village, Dundigal – Gandimaisamma Mandal (copy of the agreement of sale is enclosed for ready reference).

2. In accordance with the said agreement of sale, I was obligated to segregate the government land and the private land survey numbers under the agricultural ceiling Act which is clearly described in the schedule A to Schedule X of the agreement of sale.

ప్రణీత్ కన్‌స్ట్రక్షన్ యజమాని ఎన్ఆర్ఐలపై దుండిగల్ పియస్‌లో ఫిర్యాదు..




కేసునమోదు చేసిన ఎఫ్ఐఆర్ కాపీ..

నిషేధిత జాబితాలో ఉన్న.. ఆ సీలింగ్ భూములకు ఫెన్సింగ్ పెట్టడం, ఈ వ్యవహారంలో రెవెన్యూ అధికార వ్యవస్థ కీలకం కావడం శోచనీయం.. మరోవైపు దుండిగల్ గ్రామంలోని ఆ 14 సర్వే నెంబర్‌ల ప్రభుత్వ భూమిని, ప్రస్తుత మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ నిషేధిత జాబితాలో పెట్టారు.. అయితే సంబంధిత ప్రభుత్వ సీలింగ్ భూమి చుట్టూ, ప్రణీత్ కన్‌స్ట్రక్షన్ యజమాని కిర్బీరేకులతో ఫెన్సింగ్ పెట్టడం విశేషం.. భూ రికార్డులపై పెత్తనం ఉందనే అహంకారంతో, అటు సీసీఎల్ఏ అధికారులు, ఇటు మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్, ఆర్డీవో మల్లయ్య, తహశీల్దార్‌లు వి.భూపాల్, పద్మప్రియ, ఎమ్మెల్సీ హుకుంతో, ప్రజల ఆస్తులను ఎన్ఆర్ఐలకు అమ్ముకున్నారని అనడంలో అతిశయోక్తి కాదు.. ఏదిఏమైనప్పటికీ వెంటనే సంబంధిత సీలింగ్ భూములను ప్రభుత్వం స్వాధీన పరచుకుని, బాధ్యులైన అధికారులపై, ఎమ్మెల్సీపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు..

## ఎమ్మెల్సీ అండతో.. ఎన్ఆర్ఐలకు ప్రభుత్వ భూమి ధారాదత్తం..

దుండిగల్ గ్రామంలోని 14 సర్వే నెంబర్‌లలో సీలింగ్ మిగులు భూమిని (సర్‌ప్లస్) 19 ఎకరాలు గుర్తించిన రెవెన్యూ అధికారులు.. చట్టంలోని లొసుగులతో, నిబంధనలకు వ్యతిరేకంగా రూ.200 కోట్లు విలువైన ప్రభుత్వ భూమిని నలుగురు ఎన్ఆర్ఐలకు కేటాయించారు.. ఈ భూ కేటాయింపులో ఒక సీసీఎల్ఏ అధికారితో పాటు, అప్పటి మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్, మల్కాజిగిరి ఆర్డీవో ఈ.మల్లయ్య, దుండిగల్ తహశీల్దార్ వి.భూపాల్, మహిళా తహశీల్దార్ పద్మప్రియ కీలకపాత్ర పోషించారు.. ఈ వ్యవహారంలో స్థానిక ఎమ్మెల్సీ చక్రం తిప్పినట్లు ఫిర్యాదులో ఆకుల సతీష్ ఆరోపించారు.. అక్రమార్కులకు లబ్ది చేకూరే విధంగా 14 సర్వే నెంబర్‌ల సీలింగ్ మిగులు భూములను మొత్తం కలిపి, ఒకేచోటనే 19 ఎకరాలు కేటాయించడం గమనార్హం..

మొదటి పేజి తరువాయి

కంచే చేను మేసిన చందంగా ప్రభుత్వ భూములు కనుమరుగు అవుతున్నాయి..! కాపాడాల్సిన అధికారులే ఇందుకు ప్రధాన కారకులు అవుతున్నారు. ఈ భూ కుంభకోణం వ్యవహారంలో "సీసీఎల్ఏ అధికారితో పాటు, ఓ జిల్లా కలెక్టర్, రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో), ఇద్దరు దుండిగల్ తహశీల్దార్‌లు ఉండటం విశేషం.. వేలకోట్ల అక్రమ సంపాదన అభియోగంతో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నుండి విచారణను ఎదుర్కొంటున్న ఓ కలెక్టర్‌తో పాటు సీసీఎల్ఏ అధికారి ఇందులో కీలకపాత్ర పోషించగా..! 2019-22లో విధుల్లో ఉన్న ఇద్దరు తహశీల్దార్‌లలో ఒకరు మహిళా ఎమ్మార్వో కూడా ఈ కుంభకోణంలో ఉన్నట్లు తెలుస్తోంది.. దుండిగల్ గండిమైసమ్మ మండలం దుండిగల్ గ్రామ పరిధిలోని సీలింగ్ మిగులు భూములను ఎన్ఆర్ఐలకు కట్టబెట్టే ప్రక్రియ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ నేతృత్వంలో హుకుం జారీ చేసినట్లు.. సోమవారం కలెక్టరేట్ ప్రజావాణి ఫిర్యాదుతో బట్ట బయలు అయింది..

## పట్టా భూమిగా "ప్రణీత్ కన్‌స్ట్రక్షన్"కి ఎన్ఆర్ఐలు జిపిఏ..

దుండిగల్ మండలంలో ప్రణీత్ కన్‌స్ట్రక్షన్‌కి బీఆర్ఎస్ ఎమ్మెల్సీనే అండగా ఉన్న విషయం అందరికీ తెలిసిందే..! ఆ నలుగురు ఎన్ఆర్ఐలకు 19 ఎకరాల సీలింగ్ మిగులు భూమిని కట్టబెట్టేందుకు ఎమ్మెల్సీ ప్రధాన సూత్రదారిగా నిలిచాడని, అధికారులను కూడా ప్రలోభ పెట్టినట్లు తెలుస్తోంది.. ఆ 19 ఎకరాలను "ప్రణీత్ కన్‌స్ట్రక్షన్ కంపెనీకి" నలుగురు ఎన్ఆర్ఐలు "జిపిఏ" చేశారు.. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ.. ఊహించని విధంగా కథ అడ్డం తిరిగింది.. సంబంధిత భూమిలో రిజిస్ట్రేషన్‌ల ప్రక్రియలో సమస్యలు తలెత్తడంతో..! జిపిఏ చేసిన ఆ నలుగురు ఎన్ఆర్ఐలపై ప్రణీత్ కన్‌స్ట్రక్షన్ యజమాని ఫిర్యాదు మేరకు, దుండిగల్ పోలీస్ స్టేషన్‌లో కేసునమోదు అయినట్లు సమాచారం..

## రూ.200 కోట్లు విలువైన.. 19 ఎకరాల ప్రభుత్వ భూమి..

మేడ్చల్ జిల్లా దుండిగల్ గండిమైసమ్మ మండలం, దుండిగల్ గ్రామ శివారు ప్రభుత్వ సీలింగ్ మిగులు భూములు, 19 ఎకరాలు ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేసిన విషయం వెలుగులోకి వచ్చింది.. సంబంధిత ప్రభుత్వ భూమిని స్వాధీన పరచుకోవాలని మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో ఆకుల సతీష్ ఆధారాలతో ఫిర్యాదు చేశాడు.. వివరాల్లోకి వెళ్తితే..! దుండిగల్ గ్రామ సర్వే నెంబర్‌లు: 322,323,324,325,326, 327, 359,360,361,363,423,424,425,426 లలో ఉన్న సీలింగ్ భూమి నుండి, 19 ఎకరాల సర్‌ప్లస్ సీలింగ్ భూమిని, నిబంధనలకు విరుద్ధంగా, నలుగురు ఎన్ఆర్ఐలకు కేటాయించారు.. Lr. No. II/1599/2019, Dated: 30.08.2019నాటి రెఫరెన్స్‌తో, దుండిగల్ తహశీల్దార్‌గా మల్లయ్య ఉన్నప్పుడే ఆర్డీవోకి నివేదించినట్లు లేఖలో పేర్కొన్నారు..

# మేడ్చల్ జిల్లా కలెక్టరేట్.. ప్రజావాణిలో 76 వినతులు..

## డిఆర్వో హరిప్రియతో కలిసి అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి అర్జీల స్వీకరణ..



ప్రజావాణిలో అర్జీలను పరిశీలించి స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్, డిఆర్వో,



మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి..



**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, మే 26:** జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను తక్షణమే పరిష్కరించాలని, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులతో అడిషనల్ కలెక్టర్ ఆదేశించారు..సోమవారం డిఆర్ఓ హరిప్రియతో కలిసి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ప్రజావాణి వినతులను స్వీకరించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (76) ఫిర్యాదులు అందాయన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్‌లైన పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో లా ఆఫీసర్ చంద్రావతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## కేటీఆర్ క్యాంపు ఆఫీసులో సీఎం ఫొటో రగడ.. రేవంత్ రెడ్డి ఫొటో పగలడంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తల తోపులాట

**హైదరాబాద్ పెన్ పవర్:**రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఎమ్మెల్యే కేటీఆర్ క్యాంపు కార్యాలయం వద్ద కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని కార్యాలయంలో ఏర్పాటు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రయత్నించడంతో ఈ వివాదం తలెత్తింది. పూర్తి వివరాల్లోకి వెళితే, ప్రొటోకాల్ ప్రకారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చిత్రపటం ఉండాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ నాయకులు కేటీఆర్ కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని ఉంచేందుకు వారు ప్రయత్నించగా, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తీవ్రంగా వ్యతిరేకించారు. చిత్రపటం పెట్టకుండా వారిని అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తల మధ్య మాటామాటా పెరిగి తీవ్ర వాగ్వాదానికి దారితీసింది. అది కాస్తా తోపులాటకు దారితీసింది. ఈ గందరగోళంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటం ధ్వంసమైంది. దీంతో కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో అక్కడే ఉన్న పోలీసులు జోక్యం చేసుకున్నారు. ఇరువర్గాలను చెదరగొట్టేందుకు లాఠీఛార్జ్ చేయవలసి వచ్చింది. ఈ తోపులాట, ఘర్షణలో సిరిసిల్ల పట్టణ సీఐ కృష్ణ చేతి వేలికి గాయమైంది. పోలీసులు ఇరువర్గాలను అక్కడి నుంచి పంపించి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు.

## బీజేపీ, కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరికలు.. కేటీఆర్ కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్ పెన్ పవర్:**కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రకటించిన అభయహస్తం మేనిఫెస్టో ఈ శతాబ్దంలోనే అతిపెద్ద మోసమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. పార్టీని వీడి వెళ్ళిన పది మంది శాసనసభ్యులకు కర్రు కాల్చి వాత పెట్టాలని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. గద్వాల నియోజకవర్గానికి చెందిన కొందరు బీజేపీ, కాంగ్రెస్ పార్టీల కార్యకర్తలు నేడు హైదరాబాద్‌లో కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ విధానం “నిందలు, దండాలు, చందాలు” అన్నట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలను ఎదుర్కోవడానికి భయపడుతోందని ఆయన అన్నారు.దరానున్న రోజుల్లో పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జూన్ నెలలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపడతామని, బూత్ స్థాయి నుంచి కమిటీలను ఏర్పాటు చేస్తామని ఆయన వివరించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉందని, భవిష్యత్తులో బీఆర్ఎస్‌కు ప్రజల మద్దతు లభిస్తుందని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల తీరును ఆయన తప్పుబట్టారు.

# ఇది రైల్వే స్టేషనా.. లేక నదా..? నెలరోజులకే నీట మునిగిన అండర్ గ్రౌండ్ మెట్రో స్టేషన్?

**హైదరాబాద్ పెన్ పవర్:** నైరుతి రుతుపవనాల ప్రభావంతో మహారాష్ట్రలో జోరుగా వర్షాలు కురుస్తున్నాయి. మహారాష్ట్ర రాజధాని ముంబైని వర్షం ముంచెత్తింది. ఏడతెరిపి లేకుండా కురుస్తోన్న భారీ వర్షం ధాటికి రోడ్లపైకి వర్షపు నీరు చేరి నగరంలోని పలు ప్రాంతాలు నదులను తలపిస్తున్నాయి. దీంతో ముంబైలో రవాణా వ్యవస్థ ఎక్కడికక్కడే స్థంభించిపోయింది. నీటి ఎద్దడి వల్ల సబర్బన్ రైళ్ల రాకపోకలు కూడా నిలిచిపోయాయి. వాన ప్రభావం చివరకు మెట్రో రైళ్లపైన పడింది. మహారాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ముంబైలో అండర్ గ్రౌండ్ మెట్రో నిర్మించిన విషయం తెలిసిందే. ఈ నెల మొదట్లో BKC-వర్లి కారిడార్?ను? ప్రారంభించారు. ఈ రూట్?లో భాగమైన ఆచార్య ఆత్రే స్టేషన్ తాజా వర్షాలకు తీవ్రంగా ప్రభావితమైంది. సోమవారం (మే 26) కురిసిన కుండపోత వర్షం కారణంగా ఆచార్య ఆత్రే అండర్ గ్రౌండ్ మెట్రో స్టేషన్?లోకి మోకాలి లోతు వర్షపు నీళ్లు వచ్చాయి. దీంతో అధికారులు తాత్కాలికంగా మెట్రో స్టేషన్?ను మూసి వేసి ప్రయాణికులను సురక్షితంగా బయటకు తరలించారు.



ఆచార్య ఆత్రే అండర్ గ్రౌండ్ మెట్రో స్టేషన్లో మోకాళ్ల లోతు వరకు వర్షపు నీరు చేరిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్?గా మారాయి. వీటిపై నెటిజన్లు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రారంభించి నెల రోజులు కూడా కాక ముందే ఇదేంటని ప్రశ్నిస్తున్నారు. కోట్లకు కోట్లు ప్రజాధనం పెట్టి నిర్మిస్తే.. ఒక్క వర్షానికి మెట్రో స్టేషన్ నదిలా మారిపోయిందని సెటైర్లు వేస్తున్నారు. ఇది మెట్రో స్టేషనా లేక నదా..? అంటూ మరికొందరు వ్యంగంగా ట్వీట్లు చేస్తున్నారు. చివరకు ఈ ఘటన పొలిటికల్ టర్న్ తీసుకుంది. కాంగ్రెస్ ఎంపీ వర్ష గైక్వాడ్.. మోకాళ్ల లోతు నీటితో నదిని తలపిస్తోన్న మెట్రో స్టేషన్? వీడియోలను ఎక్స్?లో షేర్ చేస్తూ.. అధికారుల సంసిద్ధంగా లేకపోవడాన్ని విమర్శించారు. భారీగా ప్రచారం చేసిన భూగర్భ మెట్రో స్టేషన్ వర్షం కురిసిన మొదటి రోజే మునిగిపోయింది. పైకప్పు నుండి నీరు కారుతూ మెట్లపై నుండి నీళ్లు ప్రవహిస్తున్నాయి. ఇది ఎంత ప్రమాదకరమో ప్రభుత్వానికి పట్టదా అని ఆమె ప్రభుత్వాన్ని నిలదీశారు. భద్రతా తనిఖీలు, నిర్మాణ నాణ్యతను తీవ్రంగా సమీక్షించాలని ఆమె డిమాండ్ చేశారు.కాగా, మెట్రో థర్డ్ ఫేజ్?లో భాగంగా BKC నుంచి వర్లి వరకు అండర్ గ్రౌండ్ మెట్రో కారిడార్‌ను నిర్మించారు. మొత్తం 6 స్టేషన్లు గల ఈ కారిడార్?ను 2025, మే 10న మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ ప్రారంభించారు. ఇందులో తాజాగా వర్షానికి ప్రభావితమైన ఆచార్య ఆత్రే స్టేషన్ ఒకటి. ఓపెనింగ్ చేసి సరిగ్గా నెల రోజుల కూడా గడవకముందే.. మెట్రో స్టేషన్?లోకి మోకాళ్ల లోతు వరకు నీరు రావడం.. వర్షాకాలంలో అండర్ గ్రౌండ్ మెట్రో వినియోగంపై ప్రయాణికుల్లో ఆందోళనలు రేకెత్తిస్తోంది.

# తెలంగాణకు చల్లని కబురు: పలు జిల్లాల్లో వర్షాలు

**తెలంగాణలో ప్రవేశించిన రుతుపవనాలతో చల్లబడిన వాతావరణం**

**హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో వర్షం, వాహనదారులకు ఇబ్బందులు**

**ఉపరితల ద్రోణి ప్రభావంతో కురుస్తున్న వానలు**




**హైదరాబాద్ పెన్ పవర్:**నైరుతి రుతుపవనాల రాకతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. గత కొన్ని రోజులుగా ఎండ వేడిమితో అల్లాడిన ప్రజలకు ఈ వర్షాలు కాస్త ఉపశమనం కలిగించాయి. రాష్ట్రంలోని తాజా వాతావరణ పరిస్థితులపై భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ప్రకటన విడుదల చేసింది. తెలంగాణలోని ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నారాయణపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, సిద్ధిపేట, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, కుమరం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాల్లో ఈ రోజు రాత్రి ఏడు గంటల వరకు వర్షం కురిసే అవకాశం ఉందని ఐఎండీ తన ప్రకటనలో తెలిపింది. ఈ మేరకు ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

మరోవైపు, ఉపరితల ద్రోణి ప్రభావంతో హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఎస్ఆర్ నగర్, లింగంపల్లి, గచ్చిబౌలి, రాయదుర్గం వంటి అనేక చోట్ల వాన పడింది. దీంతో పలు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఆకస్మిక వర్షం కారణంగా నగరంలోని ప్రధాన రహదారులపై వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అనేక చోట్ల ట్రాఫిక్ నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

## వాట్ నెక్స్ట్.. కవితను బుజ్జగిస్తారా.. లేదంటే మందలిస్తారా..?

**హైదరాబాద్ పెన్ పవర్:**బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఎపిసోడ్ ఆ పార్టీ అధినేత కేసీఆర్ వద్దకు చేరింది. ఆమె రాసిన లేఖ... ఆ తర్వాత ఎయిర్?పోర్టు వద్ద చేసిన వ్యాఖ్యలు.. తదనంతర పరిణామాలను ఆయన నిశితంగా పరిశీలిస్తున్నట్టు తెలిసింది. కవిత ఎపిసోడ్?పై ఇప్పటివరకూ పార్టీ పెద్దలెవరూ నేరుగా స్పందించలేదు. మీడియా సమావేశంలో కేటీఆర్ రెండు మూడు ముక్కలు మాట్లాడినా.. కవిత పేరెత్తలేదు. ఈ క్రమంలోనే కవితతోనే కేసీఆర్ నేరుగా మాట్లాడే అవకాశాలున్నాయని బీఆర్ఎస్ వర్గాలు చెప్తున్నాయి. ఆమెను బుజ్జగిస్తారా.. లేదంటే మందలిస్తారా.. అన్నదానిపై పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతున్నది. కవిత, కేటీఆర్ వ్యాఖ్యల నేపథ్యంలో.. కేసీఆర్‌ను కవిత కలిసే అవకాశాలున్నాయన్న ప్రచారం జరిగింది. కానీ, ఫామ్ హౌస్‌కు కేటీఆర్ వెళ్లి ఆ ఎపిసోడ్‌పై కేసీఆర్‌తో చర్చించారు. మరోవైపు పలువురు నేతలు కవిత అంశంపై స్పందిస్తూ.. పార్టీ అధిష్ఠానం నిర్ణయానికే కట్టుబడి ఉంటామని చెప్పారు. కవిత అంశంతో పాటు జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవానికి సంబంధించి పార్టీ పరంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపైనా కేసీఆర్, కేటీఆర్ చర్చించుకున్నట్లు సమాచారం. అమెరికాలో నిర్వహించనున్న బీఆర్ ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకల అంశమూ చర్చకు వచ్చినట్టు తెలిసింది. జూన్ 1న నిర్వహించనున్న వేడుకల్లో పాల్గొనేందుకు ఈ నెల 28న కేటీఆర్‌అక్కడికి వెళ్లనున్నారు. అక్కడ కేటీఆర్ మాట్లాడాల్సిన అంశాలపై, సభ తర్వాత ప్రవాసులతో నిర్వహించాల్సిన భేటీల గురించి కూడా కేసీఆర్ పలు సూచనలు చేశారని సమాచారం. జూన్ 2న తెలంగాణభవన్? లో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను నిర్వహించాలని ఆయన సూచించినట్టు తెలిసింది.

## హైదారాబాద్‌లో వర్షం.. పలు చోట్ల ట్రాఫిక్ జామ్



**హైదరాబాద్ పెన్ పవర్:** హైదారాబాద్ లో పలు చోట్ల వర్షం పడుతోంది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్,పంజాగుట్ట,అమీర్ పేట్,ఎస్సార్ నగర్, ఎర్రగడ్డ,కూకట్ పల్లి, లింగంపల్లి, హైటెక్ సిటీ, కొండాపూర్, గచ్చిబౌలి, మాదాపూర్, యూసఫ్ గూడ్, ఖైరతాబాద్, సికింద్రాబాద్,అల్వాల్, ఉప్పల్, దిల్ సుఖ్ నగర్,ఎల్బీ నగర్,బాల్ నగర్, చింతల్, బాలనగర్, పటాన్ చెరు, రామచంద్రపురం,అమీన్ పూర్ తదితర ప్రాంతాల్లో వర్షం పడుతోంది. కొన్ని చోట్ల లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. రోడ్లపై నీళ్లు నిలిచిపోయాయి. ఉద్యోగులు ఆఫీసుల నుంచి ఇంటికెళ్లే సమయం కావడంతో ట్రాఫిక్ జామ్ అయ్యింది. కిలో మీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. వారం ముందుగానే ఏపీని టచ్ చేసిన నైరుతి పవనాలు 13 రోజుల ముందే తెలంగాణలోకి ఎంట్రీ అయిపోయాయి. ఉపరితల ద్రోణి, నైరుతి రుతు పవనాల ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలోని వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాలకు భారీ వర్ష సూచన ఇవ్వగా.. మిగతా అన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలతో పాటు ఈదురుగాలులు ఉంటాయని హైదరాబాద్ వాతావరణ శాఖ ప్రకటించింది. నైరుతి రుతు పవనాలకు మరింత బలాన్ని ఇస్తూ.. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడబోతున్నది. ఈ అల్పపీడనం బలపడితే.. తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు భారీగా పడనున్నాయి. రోహిణి కార్తె జూన్ 8వ తేదీ వరకు ఉండగా.. రోహిణి కార్తె ప్రారంభం రోజునే తెలంగాణలోకి నైరుతి రుతు పవనాలు రావటం అనేది విశేషం.

# మోతీలాల్ ఓస్వాల్ సూచించిన 8 స్టాక్స్.. కొంటే 24 శాతం వరకు లాభం!




**హైదరాబాద్ పెన్ పవర్:**చాలా రోజుల నుంచి దేశీయ స్టాక్ మార్కెట్లలో స్వల్ప గందరగోళం కొనసాగుతూనే ఉంది. ఈ క్రమంలో ఇన్వెస్టర్లు ఏ షేర్లను కొనుగోలు చేయాలి లేదా తమ స్వల్పకాలిక పెట్టుబడి వ్యూహాలకు ఎలాంటి స్టాక్స్ సరిపోతాయనే దానిపై రీసెర్చ్ చేస్తున్నారు. ఈ క్రమంలో ప్రముఖ దేశీయ స్టాక్ బ్రోకరేజ్ సంస్థ మోతీలాల్ ఓస్వాల్ 8 షేర్లను కొనుగోలుకు వీలుగా ఉన్నాయని పేర్కొంది. వీటిలో ఐటీ నుంచి స్టీల్ వరకు అనేక రంగాల షేర్లను కవర్ చేసింది.

1. ముందుగా బ్రోకరేజ్ సంస్థ ఐటీ రంగానికి చెందిన హెక్సావేర్ టెక్నాలజీస్ కంపెనీ షేర్లపై తన అభిప్రాయాన్ని వెల్లడించింది. కంపెనీ షేర్లు ప్రస్తుతం ఉన్న స్థాయి నుంచి 19 శాతం పెరిగి రూ.950కి చేరుకోవచ్చని తన అంచనాలను పంచుకుంది. కంపెనీ నిరంతరం అభివృద్ధి చెందటం, కొత్త పార్టనర్షిప్స్ వంటివి వృద్ధిపై నమ్మకాన్ని పెంచుతున్నట్లు పేర్కొంది. 2027 నాటి కంపెనీ వ్యాపార మార్జిన్లు 15.3 శాతానికి పెరుగుతాయని పేర్కొంది.

2. ఇక బ్రోకరేజ్ రాడార్లో ఉన్న మరో స్టాక్ జేఎస్డబ్ల్యూ స్టీల్. ఈ స్టాక్ ధర రానున్న కాలంలో 19 శాతం పెరుగి రూ.1190కి చేరుకోవచ్చని పేర్కొంది. దీంతో కంపెనీ షేర్లకు కొనుగోలు రేటింగ్ అందించిన మోతీలాల్ కంపెనీ ఆరోగ్యకరమైన రాబడులను నమోదు చేయటం కొనసాగిస్తుందని అభిప్రాయపడింది.

3. ఇక పెయింటింగ్ వ్యాపారంలో ఉన్న గ్రాసిమ్ ఇండస్ట్రీస్ కంపెనీ షేర్లకు కొనుగోలు రేటింగ్ ఇస్తూ 19 శాతం పెరిగి షేర్లు రూ.3వేల 170 స్థాయికి చేరుకుంటాయని మోతీలాల్ ఓస్వాల్ బలంగా చెప్పింది. వ్యాపారంలో మార్జిన్ల ఒత్తిడి కారణంగా కంపెనీ ఈపీఎస్ అంచనాలను బ్రోకరేజ్ తగ్గించింది.

4. ఆటో రంగానికి చెందిన అశోక్ లేలాండ్ స్టాక్ షేర్లు రానున్న సమీప కాలంలో 15 శాతం పెరిగి రూ.275 స్థాయికి చేరుకుంటాయని బ్రోకరేజ్ పేర్కొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కమర్షియల్ వాహనాలకు పెరుగుతున్న డిమాంక్ కంపెనీ ఆదాయాలను పెంచుతుందని బ్రోకరేజ్ వెల్లడించింది.

5. ఇక షిప్పింగ్ రంగంలో ఉన్న కంటైనర్ కార్పొరేషన్ కంపెనీ షేర్లు సమీప భవిష్యత్తులో 18 శాతం వరకు పెరిగి రూ.850 మార్కుకు చేరుకుంటాయని బ్రోకరేజ్ అంచనాల్లో పేర్కొంది. దేశీయంగా తగ్గుతున్న డిమాండ్ కారణంగా లాభాలు తగ్గే అవకాశం ఉందని మోతీలాల్ ఓస్వాల్ పేర్కొంది.

6. ఇక మెట్రో బ్రాండ్స్ స్టాక్ 16 శాతం వరకు పెరిగి రూ.14వందలకు చేరుకుంటుందని బ్రోకరేజ్ వెల్లడించింది. కంపెనీ గతంలోని ఇబ్బందుల నుంచి మెల్లగా బయటపడుతోందని, అయితే దీర్ఘకాలంలో కంపెనీ షేర్లు ఇన్వెస్టర్లకు మంచి రాబడిని ఇవ్వగలవని నమ్ముతున్నట్లు పేర్కొంది. ఖర్చులను తగ్గించుకునేందుకు కంపెనీ చేస్తున్న ప్రయత్నాలు కలిసొస్తున్నాయని పేర్కొంది.

7. మోతీలాల్ ఓస్వాల్ తాజాగా MTAR టెక్నాలజీస్ కంపెనీ షేర్లకు బై రేటింగ్ అందించింది. సమీప కాలంలో కంపెనీ షేర్ల ధర ఒక్కోటి 17 శాతం వృద్ధిని నమోదు చేసి రూ.వెయ్యి 950 స్థాయికి చేరుకుంటాయని తన అంచనాల్లో పేర్కొంది. అలాగే కంపెనీ ఆదాయాలు 30 శాతం పెరుగుదలతో, లాభాల పెరుగుదల చూస్తుందని బ్రోకరేజ్ వెల్లడించింది.

8. ఇక చివరిగా బ్రోకరేజ్ సంస్థ డ్రీమ్ ఫోక్స్ కంపెనీ షేర్లకు కొనుగోలు రేటింగ్ అందిస్తూ.. స్వల్పకాలంలో 24 శాతం వృద్ధితో రూ.350 స్థాయికి చేరుకుంటాయని పేర్కొంది. పెరుగుతున్న ఎయిర్ పోర్ట్ లాంజ్ మార్కెట్ నుంచి ఇది లాభపడనుందని మోతీలాల్ పేర్కొంది.

# భూమి పొరల్లో వేల టన్నుల గోల్డ్.. సైలెంట్‌గా పైకి వస్తోంది, ఆ ప్రాంతం వారికి పండగే..!



**హైదరాబాద్ పెన్ పవర్:**బంగారం ప్రస్తుతం భూమిపైన ఎక్కువగా ప్రజాధరణ పొందుతున్న లోహం. తరతరాల నుంచి దశాబ్ధాల నుంచి దీనికి భూమిపై అత్యంత గౌరవం, ప్రధాన్యత లభిస్తూనే వస్తోంది. దీనిని శాస్త్రవేత్తలు ల్యాబ్ లో తయారు చేయాలని ప్రయత్నించినప్పటికీ విఫలమైంది. ప్రజలు కష్టకాలంలో తమ సంపదను కాపాడుకోవటానికి కూడా దీనిపైనే ఎక్కువగా ఆధారపడుతుంటారని మనందరికీ తెలిసిందే. కానీ ప్రస్తుతం కేవలం భూమిలో దొరికే ఈ అరుదైన ఖనిజం మన ఊహలకు అందనంత తయారవుతోంది. వాస్తవానికి భూమి లోపలి పొరల్లో బంగారం ఎక్కువగా తయారు అవుతుంటుంది. దీనిపై జర్మనీలోని గొట్టింగెన్ యూనివర్సిటీ జియోకెమిస్ట్ నిల్స్ మెస్లింగ్ ఆసక్తికరమైన విషయాన్ని తమ పరిశోధనల్లో కనుక్కున్నట్లు పేర్కొన్నారు. భూమి పొరల్లోని లిథోస్పియర్ కింద అగ్నిపర్వతాలపై జరిపిన పరిశోధనల్లో బంగారం సహా ఇతర విలువైన లోహాలను కనుక్కున్నట్లు వెల్లడించారు. అయితే ప్రస్తుతం ఇవి భూమి కోర్ ప్రాంతం నుంచి మాంటిల్‌లోకి లీక్ అయ్యాయని పరిశోధనల్లో నిర్ధారించబడిందని వెల్లడించారు. మ్నొదటి ఫలితాలు వచ్చినప్పుడు బంగారాన్ని చూసి ఆశ్చర్యానికి గురైనట్లు సదరు శాస్త్రవేత్త వెల్లడించారు. అయితే ఇది మన భూమిపై ఉన్న మ్నొత్తం బంగారం కంటే తక్కువగా ఉన్నట్లు వారు అంటనా వేశారు. 99 శాతం బంగారం మెటాలిక్ కోర్ ప్రాంతంలో ఉందని.. ఇది మ్నొత్తం బయటకు వస్తే భూమిని 50 సెంటీమిటర్ల మందంతో కప్పవచ్చని వెల్లడించారు.

ప్రస్తుతం హవాయి ప్రాంతంలోని అగ్నిపర్వతాల నుంచి బయటకు వస్తున్న లావాలో రుథేరియం, బంగారం రావటంపై శాస్త్రవేత్తలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. హవాయిలోని

అగ్నిపర్వత బసాల్ట్ శిలలకు మూలం మాంటెల్ పొరల్లో ఉంది. కోర్–మాంటెల్ మధ్య ఉన్న సంబంధాలను అధ్యయనం చేయడానికి కూడా హవాయి ప్రాంతంలో ఉన్న అగ్నిపర్వతాల శిలల దోహదపడతాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఏకంగా బంగారం పైకి ఉబికిరావటం శాస్త్రవేత్తలతో పాటు ప్రపంచాన్ని ఆశ్చర్యానికి గురిచేస్తోం ది. అయితే ఈ ప్రక్రియ అంతా మన కాలికింద ఉన్న భూమి పొరల్లో దాదాపు 3వేల కిలోమీటర్లకు కింద జరగుతోంది. 4.5 బిలియన్ సంవత్సరాల కిందట తయారైన భూమి కోర్ ప్రాంతం నుంచే 99.999 శాతం బంగారం, ఇతర విలువైన లోహాలు తయారవుతుంటాయి.

## పల్లెపోరుకు సర్వం సిద్ధం.. 73 గ్రామాలు మున్సిపాలిటీల్లో విలీనం.. మేడ్చల్ జిల్లాలోని గ్రామాలన్నీ సిటీలో కలిసిపోయినయ్..!




**హైదరాబాద్ పెన్ పవర్:**పంచాయతీలకు ఎన్నికలకు పంచాయతీరాజ్ సర్వం సిద్ధం చేసింది. ఇప్పటికే ఓటరు జాబితా, వార్డుల విభజన, పోలింగ్ కేంద్రాల గుర్తింపుతోపాటు ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. బ్యాలెట్ బాక్స్?లు, బ్యాలెట్ పేపరు, ఎన్నికలకు సంబంధించి సామగ్రిని అందుబాటులోకి తీసుకొచ్చారు. ఆర్వోలు, పీవోలకు శిక్షణ ఇచ్చారు. వివిధ రాజకీయ పక్షాల నాయకులతో ఎన్నికల సంఘం సమావేశమైంది. ఎన్నికల అధికారులకు ట్రైనింగ్? కూడా పూర్తి చేశారు. త్వరలోనే మరోసారి అధికారులతో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిసింది. తెలంగాణలో 12,848 గ్రామాలు ఉండగా ప్రస్తుతం వార్డులు 1,12,680, ఎంపీటీసీ స్థానాలు 5,307 ఉన్నాయి. మున్సిపాలిటీల విస్తీరణలో భాగంగా 73 గ్రామాలను విలీనం చేశారు. దీంతో 12,775 పంచాయతీలకు మాత్రమే ఎన్నికలు జరగనున్నాయి. మరోవైపు 570 ఎంపీపీ స్థానాలు ఉండగా.. 567 మండలాలకు మాత్రమే ఎంపీపీలను ఎన్నుకోనున్నారు. ఎంపీపీ స్థానాల సంఖ్య ఎంతో జడ్పీటీసీల స్థానాల సంఖ్య అంతే ఉంటుంది. రాష్ట్రంలో ప్రస్తుతం 32 జడ్పీ చైర్మన్ స్థానాలుండగా మేడ్చల్ జిల్లాలోని గ్రామాలన్నీ సిటీలో కలవడంతో ఒక జడ్పీ చైర్మన్ స్థానం తగ్గిపోనున్నది. 31 జడ్పీ చైర్మన్లను మాత్రమే ఎన్నుకోనున్నారు.

రాష్ట్రంలో 73 గ్రామాలు మున్సిపాలిటీలో విలీనం కావడంతో ఈ గ్రామాలను లోకల్ బాడీ ఎన్నికల జాబితా నుంచి తొలగించారు. ములుగు, కల్లూరు, బిచ్‌కుంద, అలియాబాద్, రామగుండం, పెద్ద అంబర్‌పేట, చేవెళ్ల, మొయినాబాద్, కొత్తగూడెం, అమీన్‌పూర్, మద్దూరుతో పాటు పలు మున్సిపాలిటీల్లో పలు గ్రామాలు విలీనం కావడంతో మున్సిపాలిటీల పాలనలోకి వెళ్లాయి. ఈ గ్రామాల విలీనంతో ఆయా మండలాల్లోని కొన్ని గ్రామాలు కొంత డిస్టబ్ అయ్యాయి. ఎంపీటీసీ ఎన్నికలకు ఇది అవరోధంగా మారనున్నది. ఈ గ్రామాల్లో ఎన్నికల విషయంలో ఎలా ముందుకెళ్లాలనేదానిపై అధికారులు సమాలోచనలు చేస్తున్నారు.

# గోల్డ్ బాంబ్.. తులం రేటు రూ.2లక్షల 70వేలు పక్కా ఐతది..! సంచలన రిపోర్ట్

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రస్తుతం భారతదేశంలో తులం బంగారం ధర కొద్దిగా అటూ ఇటుగా రూ.లక్ష మార్కును చేరిపోయింది. ఈ పెరిగిన ధరలు చూసి చాలా మందికి కొనాలనే మాట వినిపిస్తేనే కళ్లు తిరుగుతున్నాయి. అయితే రానున్న కాలంలో బంగారం ధరలు మూడింతల వరకు పెరగవచ్చని వచ్చిన రిపోర్ట్ భారతీయ మధ్యతరగతితో పాటు ధనవంతులను సైతం ఆందోళనకు గురిచేస్తోంది. వివరాల్లోకి వెళితే లీచ్టెన్‌స్టెయిన్‌కు చెందిన పెట్టుబడి సంస్థ ఇంక్రిమెంటమ్ "గోల్డ్ వి ట్రస్ట్ రిపోర్ట్ 2025" పేరుతో బంగారం ధరలు భవిష్యత్తులో ఎలా ఉంటాయనే దానిపై ఒక రిపోర్ట్ విడుదల చేసింది. ఇందులో రానున్న ఐదేళ్లలో బంగారం ధరలు భారీగా పెరిగి 2030 నాటికి ఔన్సు అంటే 28.35 గ్రాముల బంగారం ధర ఏకంగా రూ.7లక్షల 56 వేలకు చేరుకుంటుందని పేర్కొంది. అంటే ఈ లెక్కన తులం బంగారం రేటు రూ.2లక్షల 70వేలకు చేరుకుంటుందని తెలుస్తోంది. అయితే కేవలం ఐదేళ్ల కాలంలో బంగారం ధరలు మూడింతలు కావటానికి వెనుక కీలక కారణాలను ఈ రిపోర్ట్ పేర్కొంది. ఔన్సు గోల్డ్ రేటు 8వేల 900 డాలర్లకు చేరటానికి పెరుగుతున్న ద్రవ్యోల్బణం, ప్రపంచ ఆర్థిక అనిశ్చితులు వంటి అంశాలు ప్రధాన ప్రేరేపకాలుగా ఉన్నాయని రిపోర్ట్ వెల్లడించింది. దీనికి తోడు సెంట్రల్ బ్యాంకుల విధానాలు, అంతర్జాతీయ రాజకీయ ధోరణులు దీర్ఘకాలంలో



గోల్డ్ డిమాండ్, వాటి ధరలను భారీగా పెంచుతాయని అభిప్రాయపడింది. ప్రస్తుతం పెరుగుతున్న గోల్డ్ రేట్లు దీర్ఘకాలంలో పెరుగుదలకు కేవలం ప్రారంభం మాత్రమేనని రిపోర్ట్ వెల్లడించింది. 2025 ప్రారంభం నుంచి ఏప్రిల్ వరకు గోల్డ్ రేట్లు ఏకంగా 25 శాతం పెరగటం సాధారణ భారతీయుడిని సైతం ఆందోళనకు గురిచేస్తోంది. రిపోర్ట్ పేర్కొన్నట్లు ఇదే కొనసాగితే రానున్న కాలంలో గోల్డ్ కొనటం సామాన్యులకు ఒక కలగా మిగిలిపోతుందని తెలుస్తోంది. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా మార్కెట్లు, ఫ్యామిలీ ఆఫీసులు తమ మొత్తం పెట్టుబడుల్లో కేవలం 1 శాతం మాత్రమే బంగారం లేదా ఇతర విలువైన లోహాల్లో ఇన్వెస్ట్ చేస్తున్నాయి. వారు ఎక్కువగా రియల్టీ, ప్రైవేట్ ఈక్విటీ, ఇతర పెట్టుబడి మార్గాలను ఎంచుకుంటున్నారు. దీనికి ముందు గతవారం అమెరికాలోని అతిపెద్ద బ్యాంకింగ్ సంస్థ జేపీ మోర్గాన్ గోల్డ్ ధరలపై తన అంచనాలను వెల్లడిస్తూ ఔన్సు రేటు 2029 నాటికి 6వేల డాలర్లకు చేరుకుంటుందని వెల్లడించింది. అంటే తులం బంగారం రేటు రూ.లక్ష 80వేలకు చేరుకుంటుందని తెలుస్తోంది. అంటే ప్రస్తుతం ధరల కంటే దాదాపు 80 శాతం పెరుగుదలను ఇది సూచిస్తోంది. నిజంగా ఇదే జరిగితే భవిష్యత్తులో రోల్డ్ గోల్డ్ వస్తువులతోనే ప్రజలు సంతోషపడాల్సిన పరిస్థితి రావొచ్చని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# ఏపీలో పుట్టిన పిల్లలకు కూడా.. హైదరాబాద్ సిటీలో బర్త్ సర్టిఫికెట్లు.. ఇంత మోసమా..?

**హైదరాబాద్ పెన్ పవర్:** జీహెచ్ఎంసీలో కొందరు అధికారులు డబ్బులకు ఆశపడి ఎక్కడెక్కడో పుట్టిన పిల్లలు హైదరాబాద్ నగరంలో జన్మించినట్టు ఫేక్‌బర్త్‌సర్టిఫికెట్లు ఇష్యూ చేస్తున్నట్టు తేలింది. అలాగే, కొన్ని హాస్పిటల్స్ కూడా వారికి ఇచ్చిన లాగిన్‌ఐడీలను దుర్వినియోగంచేస్తూ ఫేక్‌బర్త్‌సర్టిఫికెట్లు పొందుతున్నట్టు తెలిసింది. గతేడాది హోమ్ బర్త్?లకి సంబంధించి ఒకేసారి 74 దరఖాస్తులు రాగా, అప్పటి కమిషనర్ ఇలంబరితి అనుమానంతో విచారణకు ఆదేశించారు. ఈ ఎంక్వైరీలో విస్తుగొలిపే వాస్తవాలు వెలుగుచూశాయి.




ఫేక్‌సర్టిఫికెట్లు పొందిన వారిలో ఒకరు ఏపీలోని వెస్ట్ గోదావరి ఆచంటలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్?లో డెలివరీ కాగా, మరొకరు కర్నూల్ జిల్లాలోని నాగరూర్?లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో ప్రసవించినట్టు గుర్తించారు. ఇంకొకరు మెదక్ జిల్లా జిన్నారంలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్?లో పుట్టగా..నగరంలోని ఓ ఇంట్లో పుట్టినట్టు సర్టిఫికెట్ పొందారు. ఇంకొకరైతే ఓ బిడ్డను దత్తత తీసుకొని తనకే ఇంట్లో బిడ్డ పుట్టిందని హోమ్ బర్త్ సర్టిఫికెట్ పొందారు.

అత్తాపూర్‌లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో డెలివరీ కాగా, ఇక్కడ ఇదివరకే బర్త్ సర్టిఫికెట్ పొందారు. తర్వాత బిడ్డను కన్నతల్లి తన చెల్లికి దత్తత ఇచ్చింది. తర్వాత ఆ చెల్లెలు ఆ బిడ్డ తనకే పుట్టిందని హోమ్ బర్త్ సర్టిఫికెట్ తీసుకుంది. ఈ అడాప్షన్ లీగల్ అయితే జీహెచ్ఎంసీ అధికారికంగా బర్త్ సర్టిఫికెట్ జారీ చేస్తుంది. కానీ, వీరు ఇల్లీగల్ గా సర్టిఫికెట్ పొందడంతో ఫేక్ గా గుర్తించారు. ఈ నాలుగు సర్టిఫికెట్లను రద్దు చేయడంతో పాటు పేరెంట్స్ పై ఆయా పీఎస్‌లలో జీహెచ్ఎంసీ అధికారులు ఫిర్యాదు చేశారు. బర్త్ అండ్ డెత్ సర్టిఫికెట్ల జారీకి సంబంధించి ఎన్ని చర్యలు తీసుకున్నా ఎక్కడో ఓ చోట తప్పిదాలు జరుగుతూనే ఉన్నాయి. దీనివల్ల తరుచూ ఫేక్ సర్టిఫికెట్లు జారీ అవుతున్నాయి. దీంతో కొత్త విధానం ద్వారా సర్టిఫికెట్లు జారీ చేస్తే అక్రమాలకు

చెక్ పడుతుందని బల్దియా ఉన్నతాధికారులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో సివిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్ (సీఆర్ఎస్)ను అమల్లోకి తేవాలనుకుంటున్నారు. దేశవ్యాప్తంగా ఆఫీస్ ఆఫ్ రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా(ఓఆర్ జీఐ) ఆధ్వర్యంలోని ఈ పోర్టల్ ద్వారా దేశంలో ఎక్కడి నుంచైనా బర్త్, డెత్ సర్టిఫికెట్లు తీసుకునే వెసులుబాటు ఉంది.

## బార్ లో ఫ్రెండ్స్ మధ్య గొడవ : మధ్యవర్తిగా వెళ్లిన యువకుడు హత్య



**హైదరాబాద్ పెన్ పవర్:** ఉప్పల్‌లో తాగుబోతులు వీరంగం సృష్టించారు. మద్యం మోతాదుకు మించి తాగారో ఏమో తెలియదు కాని ఇద్దరు వ్యక్తులు కొట్టుకుంటుండగా మరో వ్యక్తి ( పవన్ కుమార్) నచ్చచెప్పేందుకు వెళ్లాడు. ఇక అంతే అందులో ఒకరు మధ్యవర్తిగా వచ్చిన పవన్ కుమార్ ను హత్య చేశారుడు. ఈ ఘటన రామంతాపూర్ గుడ్ డే బార్ లో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...రామంతాపూర్ లోని గుడ్ డే బార్ లో ఆదివారం ( మే 25) రాత్రి పవన్ కుమార్(25) అ నే వ్యక్తిని శ్రవణ్ అనే వ్యక్తి బీర్ బాటిల్ తో కొట్టడంతో పవన్ కుమార్ అక్కడికక్కడే మృతిచెందాడు. శ్రవణ్.. అతని మిత్రుడు హరి మధ్య ఘర్షణ జరుగుతుండగా.. గొడవను ఆపేందుకు పవన్ కుమార్‌వెళ్లాడు. దీంతో చేతిలో ఉన్న బీరు సీసాతో పవన్‌ను పొడవడంతో అక్కడికక్కడే మరణించాడు. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి నిందితుల ను అదుపులోకి తీసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం గాంధీ ఆస్పత్రికి తరలించారు. పవన్ కుమార్.. హరి.. శ్రవణ్ ముగ్గురూ పరిచయస్తులే. వీరిని అంబర్ పేట.. పటేల్ నగర్ం వాసులుగా పోలీసులు గుర్తించారు. వీరి మధ్య పాతకక్షలు ఏమైనా ఉన్నాయా అనే కోణంలో పోలీసులువిచారిస్తున్నారు.

## ఎవరి కడుపు నింపేందుకు అందాల పోటీలు..? హరీష్ రావు

**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ వేదికగా జరుగుతోన్న మిస్ వరల్డ్ పోటీలపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు హాట్ కామెంట్స్ చేశారు. అందాల పోటీల కోసం రూ.200 కోట్లు ఖర్చు పెట్టారు.. కానీ రైతులకు విత్తనాలు ఇవ్వడం లేదు. సీఎం రేవంత్ రెడ్డి ఎవరి కడుపు నింపేందుకు అందాల పోటీలు నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు. ఫ్యూచర్ సిటీ కోసం రూ.4వేల కోట్లు ఖర్చు పెడుతారు. కాంట్రాక్టర్లకు వేల కోట్లు బిల్లులు చెల్లిస్తారు. కానీ రైతులకు మాత్రం రైతు భరోసా డబ్బులు ఇవ్వడం లేదని మండిపడ్డారు. సోమవారం (మే 26) సిద్దిపేట జిల్లా నంగునూర్ మండలం పాలమాకుల గ్రామంలో పండగ సాయన్న, కొరివి కృష్ణ స్వామి విగ్రహాల

ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హరీష్ రావు మాట్లాడుతూ.. విగ్రహాల ఆవిష్కరించడమే కాకుండా.. ఆ మహానీయులను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. వచ్చిన ప్రతీ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. పండగ సాయన్న పేదల కోసం పోరాడి ప్రాణం వదిలారని.. కానిస్టేబుల్ కిష్టయ్య తెలంగాణ కోసం తుపాకీ?తో కాల్చుకొని మరణించారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతి గ్రామంలో చెరువులకు నీళ్ళు ఇచ్చి ముదిరాజ్?లకి ఉపాధి కల్పించామని.. తద్వారా రాష్ట్రంలో చేపల పెంపకం బాగా పెరిగిందన్నారు. సమైక్య రాష్ట్రంలో ప్రాజెక్ట్?లను పట్టించుకోలేదన్నారు. వేయి కోట్లతో కేసీఆర్ ముదిరాజ్ ఆదుకున్నారని చెప్పారు. కాంగ్రెస్ వచ్చాక సగం జిల్లాల్లో చెరువులు, కుంటల్లో చేప పిల్లలు పోయలేదని.. ఇప్పటి వరకు చేపల పెంపకం కోసం టెండర్లు కూడా పిలవడం లేదన్నారు. ముదిరాజ్?లపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. ఈ ఏడాది అన్ని చెరువుల్లో చేప పిల్లలు పోయాలని.. లేదంటే కాంగ్రెస్ సర్కార్ ను వదిలేదే లేదని హెచ్చరించారు.

# ఢిల్లీలో తెలంగాణ బీసీ కాంగ్రెస్ నేతల భేటీ



**హైదరాబాద్  పెన్ పవర్:**తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి చెందిన బీసీ నాయకులు దేశ రాజధాని ఢిల్లీలో సమావేశమయ్యారు. కులగణన అంశంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీసుకున్న చొరవను అభినందిస్తూ, ఆయనకు కృతజ్ఞతలు తెలియజేసేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో భాగంగా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన కార్యక్రమం యొక్క పురోగతిని, సంబంధిత వివరాలను రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరంగా తెలియజేశారు. రాష్ట్రంలో కులగణనను పకడ్బందీగా నిర్వహించేందుకు తీసుకుంటున్న చర్యలను వెల్లడించారు. ఢిల్లీలో జరిగిన ఈ కీలక సమావేశానికి తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు బీసీ సామాజికవర్గ నేతలు హాజరై, కులగణన ఆవశ్యకతపైనా, దాని ద్వారా బీసీలకు చేకూరే ప్రయోజనాలపైనా తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

## శ్రీశైలం వెళ్లే భక్తులకు గుడ్‌న్యూస్..



**హైదరాబాద్  పెన్ పవర్:** శ్రీశైలం మల్లన్న దర్శనానికి వెళ్లే మల్లన్న భక్తులకు ఆలయ అధికారులు గుడ్ న్యూస్ చెప్పారు. ఆలయంలో ప్రస్తుతం శని, ఆది, సోమవారాల్లో ఉదయం, రాత్రి మాత్రమే మల్లన్న స్పర్శదర్శనాన్ని కల్పిస్తున్నారు. దీనికి టికెట్లను ఆన్ లైన్‌లోనే ఉంచుతున్నారు. అయితే, స్పర్శ దర్శనం మధ్యాహ్నం స్లాట్‌ను ఆలయ అధికారులు పున: ప్రారంభించారు. తాజా నిర్ణయంతో ఇకపై శని, ఆది, సోమవారాల్లో మధ్యాహ్నం కూడా భక్తులు స్పర్శ దర్శనం చేసుకోవచ్చు. ఆ మూడ్రోజులు మధ్యాహ్నం మల్లన్న స్పర్శదర్శనం చేసుకునే వారికి ఆన్ లైన్‌లో 350 టికెట్లు, కరెంట్ బుకింగ్‌లో 200 టికెట్లు అందుబాటులో ఉంచారు. ఆలయ ఈవో శ్రీనివాసరావు ఇటీవల ఆలయ అధికారులు, ఉభయ దేవాలయాల ప్రధాన అర్చకులు, వైదిక కమిటీ, వసతి విభాగం అధికారులతో సమీక్ష నిర్వహించారు. మధ్యాహ్నం వేళల్లో స్పర్శ దర్శనం కల్పించేందుకు వైదిక కమిటీ, అధికారులు సుముఖత వ్యక్తం చేయడంతో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు.

# చైనాలో పెళ్లిళ్ల స్కాం : బంగ్లాదేశ్ అమ్మాయిలతో ఎందుకు జాగ్రత్తగా ఉండాలి..?

**హైదరాబాద్  పెన్ పవర్:**ప్రస్తుతం చైనాను కొత్త సమస్యలు ఆందోళనకు గురిచేస్తున్నాయి. పెళ్లిళ్ల రేటు తగ్గిపోవటంతో పాటు పెళ్లికాక మిగిలిపోతున్న అబ్బాయిలు కుప్పలుకుప్పలుగా పెరిగిపోవటం చైనా అబ్బాయిలను ఆందోళనకు గురిచేస్తోంది. ఇలా అయితే మూడు పదుల వయస్సు వచ్చినా పెళ్లికాకపోవటంపై చాలా మంది అడ్డదారులు తొక్కటం ప్రారంభించారని తెలుస్తోంది. ఇది చైనా చట్టాలకు విరుద్ధంగా సమస్యలకు దారితీసింది. గతంలో చైనా తెచ్చిన ఒక బిడ్డ పాలసీతో చాలా మంది ప్రస్తుతం పెళ్లిళు కాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో ఆదివారం బంగ్లాదేశ్ లోని చైనా ఎంబసీ తన పౌరులకు కీలకమైన ఆదేశాలు జారీ చేసింది. చైనా పౌరులు విదేశీ సంబంధిత వివాహాల విషయంలో చట్టాన్ని ఖచ్చితంగా పాటించాలని వార్న్ చేసింది. వీడియో ప్లాట్‌ఫారమ్‌లలో క్రాస్–బోర్డర్ డేటింగ్ కంటెంట్ లేదా పెళ్లిళ్ల బ్రోకర్ల ద్వారా మోసపోవద్దని హెచ్చరించింది. అలాగే డబ్బులకు భార్యలను కొనుక్కోవద్దని స్పష్టం చేసింది. ఇదే క్రమంలో చాలా మంది రష్యా నుంచి మహిళలను పెళ్లి చేసుకునేందుకు కూడా ప్రయత్నిస్తున్నట్లు వెల్లడైంది. విదేశీ భార్యను కొనటం అనే ఆలోచనను చైనా పౌరులు మానుకోవాలని, అలాగే బంగ్లాదేశ్ మహిళలను పెళ్లి చేసుకోవాలంటే ఒకటిరి రెండుసార్లు తిరిగి ఆలోచించుకోవాలని చెప్పింది. ఇవి వారిని ఆర్థికపరమైన, వ్యక్తిగత నష్టాల నుంచి కాపాడుతుందని పేర్కొంది. ఆన్‌లైన్ రొమాన్స్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలంది. చైనా




చట్టాల ప్రకారం ఏదైనా మ్యాచ్ మేకింగ్ ఏజెన్సీ కూడా సరిహద్దు దాటిన వివాహ సంబంధాలను కుదిర్చే సేవల్లో పాల్గొనడానికి వీలు లేదని పేర్కొంది. లాభాల కోసం ఏ వ్యక్తులు లేదా సంస్థలు ఇలాంటి కార్యకలాపాలకు నిర్వహించకూడదని చైనా హెచ్చరించింది.
బంగ్లాదేశ్ లోని న్యాయ ప్రక్రియ ఆలస్యాల కారణంగా ఎవరైనా చైనా పౌరులు పొరపాటున మ్యారేజ్ స్కామ్ ద్వారా మానవ అక్రమ రవాణా అనుమానంతో అరెస్ట్ అయితే వారు నెలల తరబడి కోర్టుల చుట్టూ తిరగాల్సి ఉంటుంది. ఇది వారి జీవితంపై భారీ ప్రభావాన్ని చూపుతుందని చైనా ఎంబసీ హెచ్చరించింది. ప్రస్తుతం చైనాలో పెళ్లికాని ప్రసాదుల సంఖ్య దాదాపు 3 కోట్లకు పైనే ఉంది. అందుకే వాళ్లు తమ జీవిత భాగస్వామి కోసం వెతుకటం విదేశీ భార్యలకు డిమాండ్ పెంచేసింది. ఈ క్రమంలో బంగ్లాదేశ్ మహిళలను వివాహం, లాభదాయకమైన ఉద్యోగాలు లేదా విద్యా అవకాశాల పేరుతో చైనాకు అక్రమ రవాణాలు పెరిగాయి. ఆ తర్వాత నేరస్థులు సదరు మహిళలను చైనీయులను వివాహం చేసుకోవాలని బలవంతం చేస్తున్న కేసులు భారీగా పెరిగిపోతున్నాయి. ఇవి పూర్తిగా చట్టవిరుద్ధమైనవి కాబట్టి చైనా పౌరులు అప్రమత్తంగా వ్యవహరించాలని రాయబార కార్యాలయం చెబుతోంది. బంగ్లాదేశ్ చట్టాల ప్రకారం ఎవరైనా మానవ అక్రమ రావాణాకు పాల్పడితే.. ఏడేళ్లు లేదా జీవితకాలం జైలు శిక్ష విధించబడుతోంది. అలాగే అక్రమ రవాణాకు సహకరించే లేదా ప్లాన్ చేసిన వ్యక్తులకు 3–7 ఏళ్ల జైలు శిక్షతో పాటు సుమారు రూ.14వేల వరకు జరిమానా విధించబడుతోంది.

# దయ్యాలు ఎవరో, బయట దయ్యాలు ఎవరో కేసీఆర్ కుటుంబం వెల్లడించాలి

**హైదరాబాద్ పెన్ పవర్:**
పది సంవత్సరాల తెలంగాణ రాష్ట్రాన్ని నియంతృత్వ అహంకారతో పరిపాలన చేశారు. కల్వకుంట్ల ఫ్యామిలీ డ్రామా తో తెలంగాణ ప్రజలను డైవర్ట్ పాలిటిక్స్ నడిపిస్తున్నారని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి విమర్శించారు. కవిత లేఖకు సమాధానాలు చెప్పాలి. తన కన్న కూతురికే టైం ఇవ్వలేదు, పార్టీ ఆవిర్భావం నుంచి కష్టపడ్డవాళ్లను కూడా బయటకు పంపిన చరిత్ర కల్వకుంట్ల కుటుంబానిది. ఇంటి దయ్యాలు ఎవరో, బయట దయ్యాలు ఎవరో కోవర్టుల గురించి కల్వకుంట్ల కుటుంబం తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలి. అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు అందుబాటులో లేడు. ప్రతిపక్షంలో ప్రజలు కూర్చోబెడితే కూడా ప్రజల తరఫున అందుబాటులో లేదు ఈ కల్వకుంట్ల కుటుంబం తెలంగాణ ప్రజలకు అవసరంలేదు. మూడు నెలల్లో, గవర్నమెంట్ పడిపోతుందన్న కెసిఆర్ కుటుంబమే పడిపోతుంది. రేవంత్ రెడ్డి సర్కార్ ను కవచం లా కాపాడుకునేందుకు ఎమ్మెల్యేలం సిద్ధంగా ఉన్నామని అన్నారు.
మాకు ప్రజలు అండగా ఉన్నారు. కవిత లేఖ నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు నేషనల్ హెరాల్డ్ కేసులో రేవంత్ రెడ్డి పేరు అని కేటీఆర్ ప్రయత్నం చేస్తున్నాడు. కేసీఆర్ చుట్టూ ఉన్న దెయ్యాలు ఎవరో కవిత చెప్పాలి. సీఎం నిత్యం ప్రజల కోసం పని చేస్తున్నందుకు రాజీనామా చేయాలా..? బీఆర్ఎస్ S పార్టీ నుంచి ఎంత మందిని మెడ పట్టి గెంటారో తెలియదా..? స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ కి అభ్యర్థులు లేరు. మీరు చేసిన అప్పులకు నెలకి 6,500 కోట్లు వడ్డీ కడుతున్నాంమని అన్నారు.
సీఎం రేవంత్ రెడ్డి రాజినామ ఎందుకు చేయాలి. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించినందుకు రాజినామా చేయాలా. 500కే సిలిండర్ ఇచ్చినందుకు రాజీనామా చేయాలా. రేషన్ కార్డులు సన్నబియ్యం ఇచ్చినందుకు రాజీనామా చేయాలా రైతన్నలకు రుణమాఫీ చేసినందుకు రాజీనామా చేయాలా. తెలంగాణలో ఉన్న యువకులకు
రాజీవ్ యువ వికాసం ద్వారా ఉపాధి ఇవ్వబోతున్నందుకు రాజీనామా చేయాలా. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పేరు వింటుంటేనే మీ ఇంట్లో నిద్ర కూడా పట్టడం లేదు. టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భరించిన రోజున ఉన్న ఆల నరేందర్, విజయశాంతి, రవీంద్ర నాయక్, విజయ రామారావు అలాంటి ఎందరునో నాయకులను బయటకు పంపిన చరిత్ర మీది. ఈటల రాజేందర్, రాజయ్యను బయటికి పంపింది నిజం కాదా. అధికారంలో వచ్చిన తర్వాత 70 రోజులు క్యాబినెట్ లేకుండా పరిపాలన చేసింది మీ అయ్యా కాదా. సిగ్గు శరం లేకుండా ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతారు. ప్రజలలో పార్టీ బతుకుంది అని చెప్పుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. మీలాంటి అహంకారం పాలన తెలంగాణ ప్రజలకు అవసరం లేదని అన్నారు.

## మరొకరి పరిస్థితి విషమం

## ఏసీబీ వలలో సబ్ రిజిస్టార్

**ఖమ్మం: పెన్ పవర్:** ఖమ్మం రూరల్ సబ్ రిజిస్టార్ ఓ వ్యక్తి వద్ద నుంచి లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సోదాలు కొనసాగాయి. ఖమ్మం రూరల్ సబ్ రిజిస్టార్ కార్యాలయం లో డాకుమెంట్స్ రైటర్ పువ్వాకాయల వెంకటేశ్వర రావుద్వారా గిఫ్ట్ డీడ్ రిజిస్ట్రేషన్ కు రూ 30 వేలు లంచం స్వీకరిస్తూ ఏసీబీ కి సబ్ రిజిస్టార్ అరుణ పట్టుపడిరది. ఏసీబీ డి ఎస్పీ వై. రమేష్ ఆధ్వర్యంలో ఏసీబీ దాడి జరిగింది. మొత్తం రూ 50 వేలు డిమాండ్ చేసి 30 వేల రూపాయలకు అంగీకారం తెలిపింది. లంచం తీసుకుంటున్నప్పుడు దొరికిపోయింది.

## ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకుందాం

**నల్గొండ: పెన్ పవర్:** ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు ప్రజలే ముందుకు రావాలన్న సంకల్పంతో తెలంగాణ పౌర స్పందన వేదిక నిర్వహిస్తున్న ప్రచార జాతకు నల్గొండలో శుభారంభం జరిగింది. రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ టీచర్స్ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నర్సరీ, ఎల్కేజీ తరగతులు కూడా ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు అలుగుబెల్లి నర్సిరెడ్డి. నల్గొండలో ప్రారంభమైన ప్రచార జాత అన్ని జిల్లాల్లో కొనసాగుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల పునరుజ్జీవనానికి సమాజం భాగస్వామ్యం కావాలని, పిల్లలు మంచి విద్య పొందాలంటే ప్రభుత్వ రంగ విద్యా వ్యవస్థ బలోపేతం కావాల్సిన అవసరం ఉందన్నారు.

## 25 కోట్ల రూపాయలతో రామగుండం హైవే సర్వీస్ రోడ్ అభివృద్ధి పనులు

**హైదరాబాద్ పెన్ పవర్:**రామగుండం హైవే లో చేపట్టిన సర్వీస్ రోడ్ విస్తరణ పనులను సోమవారం నాడు రామగుండం ఏమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ స్వయంగా పరిశీలించారు. ఈ పనులకు సుమారు రూ. 25 కోట్లు ఖర్చు అవుతుందని, నగర రవాణా వ్యవస్థను మరింత సులభతరం చేయాలనే ఉద్దేశంతో ప్రాజెక్ట్ చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. పరిశీలన సందర్భంగా ఆయన రోడ్స్ అండ్ బిల్డింగ్స్) శాఖ మరియు సింగరేణి మున్సిపల్ అధికారులు, ఇంజినీర్లు, సాంకేతిక నిపుణులతో కలిసి పనుల పురోగతిని సమీక్షించారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని, అత్యుత్తమ నాణ్యతతో, నిర్దేశిత కాలపట్టికలో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

రామగుండం హైవే అనేది స్థానిక ప్రజలకు మాత్రమే కాదు, పారిశ్రామిక అవసరాలకూ కీలక మార్గం. ట్రాఫిక్ భద్రత, వాహనదారుల సౌకర్యం కోసం సర్వీస్ రోడ్ విస్తరణ ఎంతో అవసరం. ప్రభుత్వ అభివృద్ధి పథకాల్లో ఇది ఒక ముఖ్యమైన ముందడుగు," అని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు.

స్థానిక ప్రజలు అభివృద్ధి పనులను హర్షంగా స్వీకరిస్తున్నారని, ప్రజా సహకారంతో రామగుండం మరింత అభివృద్ధి మార్గంలో దూసుకెళ్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ పర్యటనలో మున్సిపల్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నియమాలకు జోలపాడి.... అక్రమ నిర్మాణాలకు తెరలేపి

# ప్రశ్నిస్తే కేసులంటూ బెదిరింపులు



**కూకట్పల్లి: పెన్ పవర్:** వేగంగా అభివృద్ధి చెందుతున్న కూకట్పల్లి ప్రాంతంలో అభివృద్ధికి అడ్డుకట్ట వేస్తూ వెలుస్తున్న అక్రమ నిర్మాణాలు కట్టడి చేసే నాధుడు కరువయ్యాడు. ఇటీవల కాలంలో అనుమతులు లేకుండానే నిర్మిస్తున్న భవనాలు, గల్లీ వీధుల్లో విస్తరిస్తున్న అపార్టుమెంట్లు, పార్కింగ్ స్థలాలు లేకుండా ఏర్పాటు చేస్తున్న వాణిజ్య సముదాయాలు కూకట్పల్లిలో ఉండే నిత్య జీవితాన్ని క్లిష్టతరం చేస్తున్నాయి. ఈ క్రమంలో వాహనాల రద్దీ తో పాటు నీటి మళ్లింపులకు అంతరాయం ఏర్పడడం డ్రైనేజీ సమస్యలు వంటి అనేక మౌలిక సమస్యలు పెరుగుతూ వస్తున్న వాటిని అధికారులు నియంత్రించడంలో విఫలమవుతున్నారని తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**ఇంద్ర హిల్స్, మహంకాళి నగర్ లో అక్రమ నిర్మాణాలు**

కూకట్ పల్లి జోనల్ పరిధిలోని ఇంద్ర హిల్స్, మహంకాళి నగర్ లో అక్రమ నిర్మాణాలు ఏదేచ్ఛగా సాగుతున్న అధికారులు మాత్రం చూసి చూడనట్లు వదిలేస్తున్నారు. మరోవైపు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటూ ఉంటే స్థానికంగా ఉండే అధికారులు వాటిని సొమ్ము చేసుకుంటూ రోజులు గడిపేస్తున్నారు. కనీసం పార్కింగ్ సౌకర్యం కూడా లేకుండా ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తూ నిర్మాణాలు చేపట్టడమే కాకుండా టౌన్ ప్లానింగ్ అధికారులకు నిర్మాణదారులు సవాలు విసిరుతూ చక చక పనులు కానిస్తున్నారు....

**అనుమతి ఇచ్చేది ఒకటి... క్షేత్రస్థాయిలో మరొకటి..**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నియమాలు ప్రకారం ప్రతి నిర్మాణం యొక్క ప్లాన్ను ముందుగా అధికారులు ఆమోదించాల్సిన అవసరం ఉంది. అయితే, కొందరు నిర్మాణ దారులు ఈ నియమాలను విస్మరించి అనుమతులకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపడుతూ వస్తున్నారు. దీనివల్ల స్థానికంగా ఉండే కాలనీవాసులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. జీ ప్లస్ రెండు అనుమతులు తీసుకొని ఏకంగా ఆరు ఫ్లోర్లు నిర్మాణం చేపట్టడమే కాకుండా మరికొందరు నిర్మాణదారులు ఎటువంటి అనుమతులు లేకుండా అనేకంగా ఐదు ఫ్లోర్లు నిర్మిస్తున్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించాల్సిన అధికారులు కుర్చీలకే పరిమితమై తమ పని వారే చేయడం లేదంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లోకల్ గా ఉండేది తామే అంటూ ఇక్కడ ఏ అనుమతి అవసరం లేదంటూ నిర్మాణదారులు తెగేసి చెప్పడం ఎన్ని అంతస్తులైనా కట్టుకుంటాం తమను ఎవరు ఆపలేరంటూ బహిరంగంగానే ప్రగల్భాలు పలుకుతున్న వారిని నియంత్రించే వారి లేరు.

**ప్రశ్నిస్తే ఇక పోలీసులతో కేసులే....!**

అనుమతులకు విరుద్ధంగా చేపడుతున్న నిర్మాణాల గురించి ఎవరైనా ప్రశ్నిస్తే చాలు ఇక వారిపై నిర్మాణదారులు తో పాటు వారికి అండగా నిలుస్తున్న కొందరు నేతలు కేసులు పెడతామంటూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని స్థానికులు వాపోయారు. నిబంధనలను అతిక్రమించి నిర్మాణాలు చేపట్టడమే కాకుండా అధికారులను కూడా మేనేజ్ చేస్తూ వారిని మామూళ్ల మత్తులో ముంచి తమ పనులను సక్రమంగా చేసుకోవడమే కాకుండా మరొకరిని ఇలా చేసుకునేలా దారి చూపిస్తున్నారు. అధికారులు ప్రలోభాలకు లొంగి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా వ్యవహరించడం పై సర్వత్ర ప్రజల నుండి ఆగ్రహం వ్యక్తం అవుతుంది.

**చేతులు మారుతున్న కోట్ల రూపాయలు...**

నిర్మాణాల విషయంలో అక్రమంగా నిర్మిస్తే దానికి సంబంధించి కోట్ల రూపాయలు చేతులు మారుతున్నాయని స్థానిక జోనల్ కార్యాలయంలో గుసగుసలు వినపడుతున్నాయి. ప్రభుత్వానికి రావలసిన ఆదాయాన్ని నిర్మాణదారులు, అధికారులు వాటిని అందిపుచ్చుకొని కోట్ల రూపాయలను చేతులు మారుస్తున్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి చర్యలు చేపట్టాల్సిన వారే చేతులు మారాక పనులు చేసుకోండి అంటూ వారికి సహాయ సహకారాలు అందిస్తున్నారు ఎవరైనా వస్తే ఏం చేయాలి ఎలా చేయాలనేది కూడా వివరించడం విడ్డూరంగా ఉందని పలువురు ఆరోపించారు. ఇలాంటి అధికారుల పైన చర్యలు చేపట్టకపోతే జోనల్ వ్యాప్తంగా ఇబ్బంది తలెత్తే అవకాశం ఉందని స్థానిక కాలనీవాసులు వాపోయారు.

# తెలంగాణ రాష్ట్రంలో దొంగలు పడ్డారు

**చంద్రబాబుకు తొత్తుగా మారిన రేవంత్ రెడ్డి**

**సూర్యాపేట: పెన్ పవర్:** సూర్యాపేట నియోజకవర్గం లోని ఆత్మకూర్ (ఎస్) మండలం ఏపూర్ గ్రామం ఐకేపీ సెంటర్లో తడిసి మొలకెత్తిన వడ్లను మాజీమంత్రి, స్థానిక ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి పరిశీలించారు. తమ సమస్యను పరిష్కరించాలంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేసారు. మాజీమంత్రి జగదీష్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దొంగలు పడ్డారు. ఎవరికి దొరికింది వారు దోచుకుంటున్నారు. సీఎం, మంత్రులు ఎవరి దోపిడీ వాళ్లదే. ఐకేపీ కేంద్రాల్లో వడ్లు ముక్కి మొలకలొస్తున్నాయ్. 60 రోజులలైనా వడ్లు కొనలేదంటే.. ఇంతకన్నా దారుణముంటదా. ఐకేపీ కేంద్రాల్లో పౌర్ బాయిల్డ్ వాసనలు. నీళ్లు రాక అరకొరగా పండిన పంట వడ్లు మొలకల్లొచ్చినయి. ఐకేపీ కేంద్రాల్లో రైతుల కష్టాలు ప్రభుత్వానికి పట్టవా.. ఋతుపవనాలొచ్చి దుక్కి దునాల్సిన రైతు ధాన్యం కుప్పల వద్ద కాపలా కాయాల్సి వస్తుంది. వడ్లు కొనే దిక్కు లేక రైతులు తీవ్రయిబ్బందులు పడుతున్నారు. కాంటాలైనాక మిల్లుల్లో రైతులతో బేరాలు. రెండు మూడు రోజులకోసారి వచ్చే లారీల కోసం రైతుల పడిగాపులు గాస్తున్నారని అన్నారు.చివరికి రైతులు దళారుల కాళ్ళు పట్టుకునే దుస్థితి దాపురించింది. పంట పండించేందుకు కష్టపడ్డ రైతు.. వడ్లు అమ్ముకునేందుకు మరింత కష్టపడుతున్నాడు. అన్నిరంగాలతో పాటు రైతంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం మరింత అన్యాయం చేసిందని అన్నారు.ఐకేపీ కేంద్రాల్లో గింజలేకుండా ప్రభుత్వం వెంటనే కొనాలె. చంద్రబాబు చేతిలో రేవంత్ కీలుబొమ్మ. మోడీ నాయకత్వంలో చంద్రబాబు ఆడించినట్లు రేవంత్ ఆడుతుండు. నదులు మళ్ళీ దోపిడీకి గురైతున్నాయి. రేవంత్ కేసుల భయంతో మోడీ కాళ్ళు మొక్కే పనిలో ఉన్నాడు. మన సంపద ఆంధ్రకు దోచిపెట్టే కుట్ర జరుగుతుంది. కృష్ణ దోపిడీ అయిపోయింది. బనకచర్లతో గోదారి దోపిడీకి మరో కుట్ర జరుగుతుంది. బనక చర్ల ద్వారా గోదావరి జలాలు దోపిడీ జరుగుతున్నా రేవంత్ మొద్దు నిద్ర పోతున్నాడు. బీజేపీ , టీడీపీ , కాంగ్రెస్ కలిసి తెలంగాణా నీటిని దోపిడీ చేస్తున్నారని అన్నారు.కేసుల కోసం సీఎం మోడీ కాళ్ళు పట్టుకుంటే మంత్రులు చంద్రబాబుతో ఫైరవీలు చేస్తున్నారు. మంత్రులు కమిషన్ల పనిలో ఉంటే.. చంద్రబాబు

తెలంగాణ నీళ్లను దోచుకుంటున్నాడు. కండ్ల ముందు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకోం. కెసిఆర్ నాయకత్వంలో మరో ఉద్యమం తప్పదు. మన నీళ్లు మనకు వాడలేని నీచ స్థితిలో ఇక్కడి మంత్రులు. కాంగ్రెస్, బీజేపీ, ఎంపీలు చేతకాని స్థితిలో వున్నరు. పాలన చేతకాక పోతే క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలని అన్నారు.